Namasthe Telangana - - -



# దేశంలో తొలి ఈ-వేస్ట్ క్లినిక్ ఏ నగరంలో ఉన్నది?

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com

## సైన్స్ & టెక్నాలజీ






మార్క భిక్షపతి
సీనియర్ ఫ్యాకల్టీ
షైన్ ఇండియా అకాడమీ
హైదరాబాద్

**1. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?**
ఎ. పర్యావరణ రంగంలో కృషి చేసినవారికి ఇచ్చే నోబెల్ అవార్డుగా 'టేలర్ (Tyler)' అవార్డును పిలుస్తారు.
బి. టేలర్ అవార్డును 1973లో ప్రారంభించారు
సి. 2020 ఏడాదికిగాను టేలర్ అవార్డును పొందిన భారతీయ పర్యావరణవేత్త – పవన్ సుఖ్‌దేవ్
డి. 2020లో పవన్ సుఖదేవ్‌తోపాటు టేలర్ అవార్డును పొందినవారు – గ్రెచెన్ సి. డైలీ
1) ఎ, బి 2) ఎ, సి, 3) ఎ, బి, సి 4) పైవన్నీ

**2. జాతీయ బ్రాడ్‌బ్యాండ్ మిషన్‌ను కేంద్ర సమాచార, సాంకేతిక శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ 2019, డిసెంబర్ 17న ప్రారంభించారు. జాతీయ బ్రాడ్‌బ్యాండ్ మిషన్‌కు సంబంధించి సరికానిది ఏది?**
1) 2024 నాటికి అన్ని గ్రామాలకు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పిస్తారు.
2) 30 లక్షల కి.మీ. ఆప్టికల్ ఫైబర్ కేబుల్ ఏర్పాటు చేస్తారు.
3) రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో డిజిటల్ కమ్యూనికేషన్ సదుపాయాన్ని మదింపు చేసి 'బ్రాడ్‌బ్యాండ్ రెడీనెస్ ఇండెక్స్'ను అభివృద్ధి చేస్తారు.
4) డిజిటల్ టెక్నాలజీ అందుబాటు ధరలకు, అందరికి అందేలా చూస్తారు.

**3. 2019, డిసెంబర్‌లో స్పెయిన్ రాజధాని మాడ్రిడ్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ సదస్సు (కాప్-25) జరిగింది. అయితే 2020లో 'కాప్-26' ఏ దేశంలో జరుగనుంది?**
1) చిలీ 2) స్కాట్లాండ్
3) బల్గేరియా 4) ఐర్లాండ్

**4. ప్రఖ్యాత భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త హరగోవింద్ ఖొరానా పేరిట ప్రత్యేక పరిశోధనా విభాగాన్ని పాకిస్థాన్‌లోని ఏ నగరంలో ఏర్పాటు చేయనున్నారు?**
1) రావల్పిండి 2) ఇస్లామాబాద్
3) లాహోర్ 4) అబోటాబాద్

**5. జమ్ముకశ్మీర్ స్వయంప్రతిపత్తిని రద్దుచేసిన తర్వాత ఇంటర్నెట్ తదితరాలపై విధించిన ఆంక్షలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించిన సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం.. 'రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 19' ప్రకారం ఇంటర్నెట్ ప్రజల ప్రాథమిక హక్కు' అని అత్యంత కీలక తీర్పు వెలువరించింది. ఈ త్రిసభ్య ధర్మాసనానికి నేతృత్వం వహించినది ఎవరు?**
1) జస్టిస్ డీవై చంద్రచూడ్ 2) జస్టిస్ ఎస్ఏ బోబ్డే
3) జస్టిస్ అశోక్ భూషణ్ 4) జస్టిస్ ఎన్‌వీ రమణ

**6. రోడ్డు భద్రత, వాహనాల నుంచి వచ్చే కర్బన ఉద్గారాలను తగ్గించాలనే ఉద్దేశంతో ఏ రాష్ట్రం 2020 నుంచి ప్రతినెల ఒక రోజును 'నో వెహికల్ డే'గా నిర్వహించాలని నిర్ణయించింది?**
1) రాజస్థాన్ 2) త్రిపుర
3) మహారాష్ట్ర 4) కేరళ

**7. వాతావరణ సంక్షోభాలను తగ్గించే విధంగా కృషిచేసిన వారికి గుర్తింపుగా 'ఎర్త్ శాట్ ప్రైజ్'ను ఇవ్వనున్న దేశం?**
1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్
3) ఇటలీ 4) అమెరికా

**8. రాష్ట్రానికి చెందిన గెజిట్ నోటిఫికేషన్లను తెలుసుకోవడానికి దేశంలో తొలిసారిగా 'ఈ-గెజిట్ పోర్టల్'ను ప్రారంభించిన రాష్ట్రం ఏది?**
1) కర్ణాటక 2) తమిళనాడు
3) మహారాష్ట్ర 4) ఒడిశా

**9. నూతనంగా ఏర్పాటైన నేషనల్ మెడికల్ కమిషన్‌కు తొలి చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) హర్షవర్ధన్ 2) శ్రీనాథ్‌రెడ్డి
3) సురేష్‌చంద్ర వర్మ 4) హెచ్‌ఆర్ నాగేంద్ర

**10. దేశంలో తొలి 'టర్టిల్స్' పునరావాస కేంద్రాన్ని భాగల్‌పూర్ ఫారెస్ట్ డివిజన్‌లో ప్రారంభించారు. ఈ కేంద్రం ఏ రాష్ట్రంలో ఉన్నది?**
1) బీహార్ 2) త్రిపుర
3) ఒడిశా 4) అసోం

**11. దేశంలోని 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 62 నగరాల్లో ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు సంబంధించిన 2,636 చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్ర భారీ పరిశ్రమల అనుమతిచ్చింది. ఏ కార్యక్రమంలో భాగంగా ఈ అనుమతి ఇచ్చారు?**
1) FAME INDIA 2) UDAY
3) UJALA 4) KUSUM

**12. కేంద్ర విదేశాంగ శాఖలో కొత్త సాంకేతికతను ఉపయోగించుకోవడానికి నెస్ట్ (NEST) అనే పేరుతో ఒక విభాగాన్ని ఏర్పాటు చేశారు. నెస్ట్ పూర్తి రూపం ఏమిటి?**
1) నేషనల్ ఎమర్జింగ్ అండ్ స్ట్రాటజిక్ టెక్నాలజీస్
2) న్యూ ఎమర్జింగ్ అండ్ స్ట్రాటజిక్ టెక్నాలజీస్
3) నేషనల్ ఎంట్రప్రెన్యూర్ అండ్ సొసైటీ బేస్డ్ టెక్నాలజీస్
4) న్యూ ఎమర్జింగ్ అండ్ స్ట్రాటజిక్ టెంపర్‌మెంట్

**13. 107వ జాతీయ సైన్స్ కాంగ్రెస్ జనవరి 3 నుంచి 7 వరకు బెంగళూరులోని ఏ విశ్వవిద్యాలయంలో జరిగింది?**
1) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్
2) మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ
3) యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్
4) హిందుస్థాన్ ఏరోనాటిక్స్ & రామన్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్

**14. 107వ జాతీయ సైన్స్ కాంగ్రెస్-2020 ఇతివృత్తం ఏమిటి?**
1) సైన్స్ & టెక్నాలజీ : రూరల్ డెవలప్‌మెంట్
2) సైన్స్ & టెక్నాలజీ : ది ఫ్యూచర్ ఆఫ్ ఇండియా
3) ది రోల్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ : ఎమర్జింగ్ టెక్నాలజీ
4) సైన్స్ & టెక్నాలజీ : ది పయనీర్స్ ఆఫ్ స్పేస్ టెక్నాలజీ

**15. ఏ దేశంలో సోలార్ పార్కులను ఏర్పాటు చేయడానికి భారత్‌కు చెందిన ఎగ్జిమ్ (EXIM) బ్యాంకు 75 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేసింది?**
1) సోమాలియా 2) రువాండా
3) ఫిజీ 4) క్యూబా

**16. ఇటీవల ఏ దేశానికి చెందిన 'ప్యాడిల్ షిష్'ను అంతరిస్తున్న జీవిగా 'ఐయూసీఎన్' ప్రకటించింది?**
1) శ్రీలంక 2) బంగ్లాదేశ్
3) చైనా 4) జపాన్

**17. దేశంలో తొలిసారిగా అంధులకు ఉపయోగపడేలా రైల్వేస్టేషన్ మార్గాన్ని నావిగేషన్ చేసిన తొలి రైల్వేస్టేషన్ ఏది?**
1) మైసూర్ రైల్వేస్టేషన్
2) బేగంపేట రైల్వేస్టేషన్
3) ముత్తుంగ రైల్వేస్టేషన్ 4) జైపూర్ రైల్వేస్టేషన్

**18. ప్రాజెక్టు నేత్ర (NETRA)లో భాగంగా ఆప్టికల్ టెలిస్కోప్‌లను అందజేయడానికి ఇస్రోకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్‌కు మధ్య ఒక ఒప్పందం జరిగింది. అయితే ప్రాజెక్టు నేత్రను విస్తరించండి.**
1) నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్
2) నేషనల్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రాకింగ్ అండ్ అనాలిసిస్
3) నెట్‌వర్క్ ఫర్ స్పేస్ ఆబ్జెక్ట్ ట్రెయినింగ్ అండ్ అనాలిసిస్
4) నెటవర్క్ ఫర్ ఎంకరేజ్ ట్రెయినింగ్ అండ్ రిమెంబరింగ్

**19. 'AK-203' రైఫిళ్లను భారత్ ఏ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్నది?**
1) రష్యా 2) బ్రిటన్
3) ఇజ్రాయెల్ 4) ఫ్రాన్స్

**20. గోవాలో జనవరి నెలలో జరిగిన 'నసీమ్-అల్-బహర్' అనే నావికా విన్యాసాల్లో పాల్గొన్న దేశాలు ఏవి?**
1) భారత్–మాల్దీవులు 2) భారత్–శ్రీలంక
3) భారత్–ఒమన్ 4) భారత్–బంగ్లాదేశ్

**21. 2020 సంవత్సరాన్ని 'సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్' ఏమని ప్రకటించింది?**
1) ఇయర్ ఆఫ్ మొబిలిటీ
2) ఇయర్ ఆఫ్ రిక్రూట్‌మెంట్
3) ఇయర్ ఆఫ్ యూత్ 4) నేషన్స్ ప్రైడ్

**22. గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా ఇస్రో త్వరలో ప్రయోగించనున్న ఉపగ్రహం 'IDRSS' పూర్తి రూపం?**
1) ఇండియన్ రిలే శాటిలైట్ సిస్టమ్
2) ఇండియన్ డాటా రిలే శాటిలైట్ సిస్టమ్
3) ఇండియన్ డాటా రిలే సిస్టమ్ సర్వీస్
4) ఇండియన్ డాటా రేట్ శాటిలైట్ సిస్టమ్

**23. 2020, మార్చిలో విశాఖపట్నంలో నిర్వహించనున్న బహుళ దేశాలు పాల్గొనే నావికా విన్యాసాల పేరు 'మిలాన్'. అయితే ఈ నావికా విన్యాసాల ఇతివృత్తం ఏమిటి?**
1) ఎనర్జీ ఎక్రాస్ ద ఓషియన్స్
2) సినర్జీ ఎక్రాస్ ద సీస్
3) ఎనర్జీ అరౌండ్ ద సీస్
4) సినర్జీ అరౌండ్ ద ఓషియన్స్

**24. సమాచార సాంకేతిక సంస్థ అయిన 'ట్రూ కాలర్'కు సీఈవోగా నియమితులైనది ఎవరు?**
1) అలాన్ మమెడి 2) లారీపేజ్
3) క్యారీలాల 4) మాక్‌చా

**25. భారత్, జపాన్ దేశాల 19వ సంయుక్త నావికా విన్యాసాలు 'సహ్యోగ్-కైజిన్'ను దేశంలోని ఏ నగర తీరప్రాంతంలో నిర్వహించారు?**
1) విశాఖపట్నం 2) కోల్‌కతా
3) చెన్నై 4) కాకినాడ

**26. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు రాజీవ్‌రాయ్ భట్నాగర్ స్థానంలో నూతన డైరెక్టర్ జనరల్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) ఆనంద్ ప్రకాశ్ మహేశ్వరి
2) సుర్జీత్‌సింగ్ దేశ్వాల్
3) వినోద్‌కుమార్ జోహ్రి 4) రంజన్ ప్రకాశ్

**27. 2020, మార్చి 12 నుంచి 15 వరకు బేగంపేట ఎయిర్ పోర్టులో నిర్వహించనున్న 'వింగ్స్ ఇండియా-2020' అనే ఎయిర్ షో ఇతివృత్తం ఏమిటి?**
1) ఫ్లయింగ్ ఎనీ వేర్ 2) ఫ్లయింగ్ ఫర్ ఆల్
3) ఫ్లయింగ్ టూరిజం 4) ఫ్లయింగ్ ద వరల్డ్

**28. గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న ఉద్రిక్తతల నుంచి భద్రత కోసం భారత నావికాదళం నిర్వహిస్తున్న ఆపరేషన్ పేరు?**
1) ఆపరేషన్ వెనిల్లా 2) ఆపరేషన్ సన్‌రైజ్
3) ఆపరేషన్ బ్లూ 4) ఆపరేషన్ సంకల్ప్

**29. సముద్ర జలాలపైనున్న నౌకపై దిగిన తొలి స్వదేశీ తేలికపాటి యుద్ధ విమానంగా తేజస్ (ఎల్‌సీఏ) గుర్తింపు పొందినది. అయితే తేజస్ సముద్ర జలాల్లోని ఏ విమానవాహక నౌకపై దిగింది?**
1) ఐఎన్ఎస్ విక్రమాదిత్య
2) ఐఎన్ఎస్ సింధురక్షక్
3) ఐఎన్ఎస్ అండమాన్
4) ఐఎన్ఎస్ సాత్పురా

**30. 'జాతీయ నీటి విధానం' ముసాయిదాపై అధ్యయనం చేయడానికి కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీకి చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) వాసుదేవ్ మొహి 2) మిహిర్ షా
3) మధూరి విజయ్ 4) క్రిష్ణ త్రిలోక్

**31. దేశానికి చెందిన ఏ రక్షణ విభాగం ఇటీవల 'వింగ్ రైడర్' పేరుతో అతిపెద్ద విన్యాసాలను నిర్వహించింది?**
1) సైనిక విభాగం 2) నావికా విభాగం
3) వైమానిక విభాగం 4) కోస్ట్‌గార్డ్

**32. భారత్, రష్యాకు మధ్య జరిగిన ఒప్పందంలో భాగంగా 'S-400' అనే క్షిపణి వ్యవస్థను ఏ సంవత్సరం నాటికి రష్యా .. భారత్‌కు సరఫరా చేయనుంది?**
1) 2022 2) 2023
3) 2024 4) 2025

**33. తమ రాష్ట్రంలోని యువత ఉద్యోగాల అన్వేషణ కోసం 'రోజాగార్ సంగి' అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించిన రాష్ట్రం ఏది?**
1) ఉత్తరప్రదేశ్ 2) ఉత్తరాఖండ్
3) ఛత్తీస్‌గఢ్ 4) త్రిపుర

**34. దేశంలో నగదు చెల్లింపులకు సంబంధించి నూతన విధానాన్ని తయారుచేసే 'నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా' మొదటిసారి బ్లాక్‌చైన్ సాంకేతికతను ఉయోగించి చెల్లింపులను వేగవంతం చేయడానికి కింది ఏ వ్యవస్థను ప్రారంభించింది?**
1) ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం 2) వజ్ర ప్లాట్‌ఫాం
3) యూపీఐ ప్లాట్‌ఫాం 4) బీమ్ ప్లాట్‌ఫాం

**35. 2020, జనవరి 19న అణ్వస్త్రాలను మోసుకుని పోగల 'కే-4' క్షిపణిని విశాఖపట్నం తీర ప్రాంతం నుంచి డీఆర్‌డీవో విజయవంతంగా ప్రయోగించింది. అయితే కే-4 క్షిపణి ఎస్ఎల్‌బీఎమ్ (SLBM) రకానికి చెందినది. SLBM పూర్తిరూపం?**
1) సబ్‌మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ మిస్సైల్
2) సీ లాంచ్డ్ బాలిస్టిక్ మిస్సైల్
3) శాటిలైట్ లాంచ్డ్ బాలిస్టిక్ మిస్సైల్
4) సబ్‌మెరైన్ లాంచ్డ్ బేసల్ మిస్సైల్

**36. 'ట్రూ నాట్ (True Not)' అనే పేరుతో క్షయవ్యాధిని గుర్తించే పరీక్షను అభివృద్ధి చేసిన దేశంగా 'వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (WHO)' ఏ దేశాన్ని ప్రకటించింది?**
1) భారత్ 2) జర్మనీ
3) అమెరికా 4) చైనా

**37. దేశంలో యుద్ధ జంతువుల స్మారకాన్ని (వార్ మెమోరియల్ ఆఫ్ యానిమల్స్‌ను) ఏ నగరంలో ఏర్పాటు చేయనున్నారు?**
1) వారణాసి 2) గ్రేటర్ నోయిడా
3) అయోధ్య 4) మధుర

**38. దేశంలో తొలి ఈ-వేస్ట్ క్లినిక్‌ను ఏ నగరంలో ఏర్పాటు చేశారు?**
1) భోపాల్ 2) నాగపూర్
3) హైదరాబాద్ 4) న్యూఢిల్లీ

**39. 'ఘజ్నవి' అనే పేరుతో క్షిపణిని ఏ దేశం ఇటీవల విజయవంతంగా పరీక్షించింది?**
1) మాల్దీవులు 2) బంగ్లాదేశ్
3) పాకిస్థాన్ 4) మలేషియా

**40. 2020, డిసెంబర్‌లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఏ రోబోను అంతరిక్షంలోకి పంపనుంది?**
1) వ్యోమమిత్ర 2) సాగా
3) ప్రత్యూష్ 4) సాగరిక

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-4 | 2-1 | 3-2 | 4-3 | 5-4 | 6-1 |
| 7-2 | 8-4 | 9-3 | 10-1 | 11-1 | 12-2 |
| 13-3 | 14-1 | 15-4 | 16-3 | 17-1 | 18-1 |
| 19-1 | 20-3 | 21-1 | 22-2 | 23-2 | 24-1 |
| 25-3 | 26-1 | 27-2 | 28-4 | 29-1 | 30-2 |
| 31-1 | 32-4 | 33-3 | 34-2 | 35-1 | 36-1 |
| 37-4 | 38-1 | 39-3 | 40-1 | | |